ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 22-06-2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఇరాన్‌లోని ఫోర్డోతో సహా మూడు అణు కేంద్రాలపై అమెరికా దాడి జరిపింది. ఈ దాడులపై ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు అమెరికాకు అభినందనలు తెలిపారు.
2. ఆపరేషన్ సింధు కింద ఇప్పటివరకు ఇరాన్ నుండి 1,117 మంది భారతీయులను స్వదేశానికి తరలించారు.
3. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు నుండి రెండు రోజుల పాటు ఛత్తీస్‌గఢ్‌లో పర్యటిస్తారు.
4. దేశ రాజధాని ఢిల్లీలో ఒలింపిక్ డే రన్‌ను ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా, కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడల మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ ఈ ఉదయం ప్రారంభించారు.

-------------------------

**NEW. ISRAEL- IRAN**

ఇరాన్‌లోని ఫోర్డోతో సహా మూడు అణు కేంద్రాలపై అమెరికా దాడి చేసిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్‌లోని ఇరాన్ అణు కేంద్రాలపై అమెరికా దాడులు నిర్వహించిందని, అన్ని విమానాలు ఇరాన్ గగనతలం నుండి బయటపడ్డాయని ఆయన సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నారు. ఈ యుద్ధాన్ని ముగించడానికి ఇరాన్ అంగీకరించాలని అధ్యక్షుడు ట్రంప్ అన్నారు. శాంతికి సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. ఈ ఉదయం దేశాన్ని ఉద్దేశించి ప్రసంగించిన ట్రంప్ ఈ దాడులను అద్భుతమైన విజయంగా పేర్కొన్నారు.

------------ **బైట్ ట్రంప్** ----------

ఇస్లామిక్ రిపబ్లిక్‌లోని ఇస్ఫహాన్, నటాంజ్, ఫోర్డో అణు కేంద్రాలపై దాడి జరిగిందని ఇరాన్ అధికారిక మీడియా ధృవీకరించింది. ఆ ప్రదేశాలను వాటి సుసంపన్నమైన యురేనియం నిల్వలతో పాటు ముందుగానే ఖాళీ చేయించినట్లు IRIB ప్రసార సంస్థ పేర్కొంది.

**NSD**

------------------------

## GUTERRES-NETANYAHU- US STRIKES

ఇరాన్ అణు కేంద్రాలపై దాడి చేయాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు అభినందనలు తెలిపారు. ఇరాన్‌పై దాడి చేయాలనే ట్రంప్ నిర్ణయాన్ని ప్రశంసిస్తూ ఆయన ఒక వీడియోను విడుదల చేశారు. ఈ నిర్ణయం చరిత్రను మారుస్తుందని నెతన్యాహు పేర్కొన్నారు. ఆపరేషన్ రైజింగ్ లయన్ కింద ఇజ్రాయెల్ నిజంగా అద్భుతమైన పనులు చేసిందని ఆయన అన్నారు.

----------- **బైట్ నెతన్యాహు** -------

ఇదిలాఉండగా, ఇరాన్‌పై అమెరికా దాడులను ప్రమాదకరమైన చర్యగా ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ పేర్కొన్నారు. ఈ చర్యల వల్ల మధ్యప్రాచ్యంలో వివాదం అదుపు తప్పుతుందని హెచ్చరించారు. ఐక్యరాజ్యసమితి చార్టర్, అంతర్జాతీయ చట్ట నియమాల ప్రకారం నడుచుకోవాలని, వివాద తీవ్రతను తగ్గించాలని సభ్య దేశాలకు ఆయన పిలుపునిచ్చారు. వివాదానికి సైనిక పరిష్కారం లేదని, ఏకైక పరిష్కార మార్గం చర్చలేనని ఆయన పేర్కొన్నారు.

**NSD**

------------------------

## IAEO- US STRIKES

ఇరాన్ లోని అణు కేంద్రాలపై దాడులు అంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించడమేనని ఆ దేశ అణుశక్తి సంస్థ పేర్కొంది. ఫోర్డో, ఇస్ఫహాన్, నటాంజ్ ప్రదేశాల సమీపంలో నివాసితులకు ప్రమాద సంకేతాలను రేడియేషన్ వ్యవస్థ సమాచారం, క్షేత్రస్థాయి నివేదికలు చూపించడం లేదని టెహ్రాన్ ఏజెన్సీ తెలిపింది.

**NSD**

------------------------

**REV. NEPAL-SRI LANKA-OP SINDHU**

ఆపరేషన్ సింధు కింద ఇప్పటివరకు ఇరాన్ నుండి 1,117 మంది భారతీయులను స్వదేశానికి తరలించారు. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ విషయం వెల్లడించింది. మషద్ నుండి న్యూఢిల్లీలో నిన్న రాత్రి దిగిన ప్రత్యేక విమానంలో 290 మంది భారతీయ పౌరులు ఇరాన్ నుండి సురక్షితంగా స్వదేశానికి తిరిగి వచ్చారని తెలిపింది. నిన్న సాయంత్రం, మషద్ నుండి మరో విమానం ఇరాన్ నుండి 310 మంది భారతీయ ప్రజలతో న్యూఢిల్లీ చేరుకుంది.

ఇదిలాఉండగా ఘర్షణలు నెలకొన్న ఇరాన్ నుండి ఆపరేషన్ సింధు కింద తమ ప్రజలను తరలించడంలో సహాయం చేసినందుకు నేపాల్, శ్రీలంక దేశాలు భారతదేశానికి కృతజ్ఞతలు తెలిపాయి. నేపాలీ విద్యార్థులను తరలించడంలో సహాయం చేసినందుకు భారత విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్‌కు నేపాల్ విదేశాంగ మంత్రి అర్జు రాణా దేవ్ బా కృతజ్ఞతలు తెలిపారు. ఇరాన్ నుండి నేపాలీ జాతీయులను తరలించడంలో భారతదేశం త్వరితగతిన సహాయం చేసినందుకు ఆమె సామాజిక మాధ్యమ పోస్ట్‌లో కృతజ్ఞతలు తెలిపారు.

భారత ప్రజలతో పాటు ఇరాన్ నుండి శ్రీలంక ప్రజలను కూడా తరలించడంలో సకాలంలో సహాయం చేసినందుకు భారత ప్రభుత్వానికి శ్రీలంక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.

**NSD**

------------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

---------------------------------

**SHAH - CHHATTISGARH VISIT**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు నుండి రెండు రోజుల పాటు ఛత్తీస్‌గఢ్‌లో పర్యటిస్తారు. ఈ

పర్యటనలో రాయ్‌పూర్ తో పాటు నారాయణ్‌పూర్ జిల్లాలో వివిధ కార్యక్రమాల్లో హోంమంత్రి పాల్గొంటారు.

రాయ్‌పూర్‌లో నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ, సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ క్యాంపస్‌కు అమిత్ షా ఈరోజు శంకుస్థాపన చేస్తారు. ఈ ఫోరెన్సిక్ సైన్స్ విశ్వవిద్యాలయాన్ని దాదాపు నాలుగు వందల కోట్ల రూపాయల వ్యయంతో దాదాపు నలభై ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తారు. భద్రతా సంబంధిత అంశాలపై అమిత్ షా ఈరోజు రాయ్‌పూర్‌లో ఛత్తీస్‌గఢ్ పక్క రాష్ట్రాల పోలీస్ ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహిస్తారు. వామపక్ష తీవ్రవాదంపై భద్రతను కూడా మరో సమావేశంలో సమీక్షిస్తారు.

**NSD**

------------------------

**SHAH - INTERVIEW**

భారతదేశం ప్రపంచ ఆర్థిక శక్తి కేంద్రంగా మారడానికి సిద్ధంగా ఉందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. పాకిస్తాన్ తో సింధు జల ఒప్పందాన్ని భారతదేశం ఎప్పటికీ పునరుద్ధరించదని ఒక ఆంగ్ల దినపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా పేర్కొన్నారు.

**NSD**

------------------------

**DELHI - OLYMPIC DAY RUN**

దేశ రాజధానిలోని జెఎల్ఎన్ స్టేడియం నుండి ఒలింపిక్ డే రన్‌ను ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా, కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడల మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ ఈ ఉదయం జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు పిటి ఉష కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా మీడియాతో మాట్లాడారు. ఢిల్లీలో జరిగిన ఒలింపిక్ దినోత్సవ వేడుకలు, పరుగు అపారమైన ఆనందాన్ని కలిగించాయని ఆమె పేర్కొన్నారు. వేలాది మంది ఢిల్లీ వాసులు ఈ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం మెరుగైన క్రీడా మౌలిక సదుపాయాలు, అథ్లెట్లకు సౌకర్యాల వైపు నిరంతరం అభివృద్ధి చెందుతోందని ఆమె వివరించారు. ఒలింపిక్ సంఘం 'లెట్స్ మూవ్' ప్రచారం కింద ఈ ఒలింపిక్ డే రన్ జరిగింది.

అనంతరం కేంద్ర మంత్రి డా.మన్ సుఖ్ మాండవీయ నేతృత్వంలో ఫిట్ ఇండియా సైకిల్ యాత్ర జరిగింది.

**NSD**

------------------------

**IMD - WEATHER**

మధ్యప్రదేశ్, కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్ర, గుజరాత్, తూర్పు రాజస్థాన్, దక్షిణ హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఉప-హిమాలయన్ పశ్చిమ బెంగాల్, సిక్కింలలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

**NSD**

------------------------

**TELANGANA - ALL WOMEN STATION**

తెలంగాణలో దీర్ఘకాలంగా ఉన్న భూ వివాదాలను పరిష్కరించడానికి గత 15 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా జరిగిన 'రెవెన్యూ సదస్సులకు ఎనిమిదిన్నర లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. భూ భారతి చట్టం అమలులో భాగంగా గ్రామ, మండల స్థాయిలో వ్యవసాయ భూ సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా మూడు దశల్లో సుమారు 10 వేల రెవెన్యూ సదస్సులు జరిగాయి. ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించడానికి రెవెన్యూ అధికారులు ప్రతి గ్రామంలో పర్యటించారు. BRS పాలనలో తీసుకువచ్చిన ధరణి పోర్టల్‌లో రాష్ట్ర రెవెన్యూ రికార్డులలోని లోపాలను సరిదిద్దడానికి, భూ పరిపాలనలో పారదర్శకతను తీసుకురావడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. వేగవంతమైన పరిష్కారం కోసం అన్ని దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

**NSD**

------------------------

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వినవచ్చు.

---------------------

**KAH** **DP-II**
**22.06.2025**

**IAEO- US STRIKES**
Iran's Atomic Energy Organisation has stated that the attacks on its nuclear sites constitute a violation of international law. Tehran's agency said radiation system data and field surveys do not show signs of contamination or danger to residents near the sites of Fordow, Isfahan and Natanz.

In a statement, the organisation has said scientists and experts will keep the country’s nuclear industry moving forward. It said, it will be taking necessary steps which will include legal actions.

**SANYUKTA/BBC/ALJAZEERA/0930HRS**

**MK** **MP-II**
**22.06.2025**

**GUTERRES-NETANYAHU- US STRIKES**

Israeli Prime Minister Benjamin Netanyahu congratulated US President Trump on his decision of striking Iran's nuclear facilities. He released a video praising Mr Trump’s decision to attack Iran, stating that it will change the history. He further said, under Operation Rising Lion, Israel has done truly amazing things.

Meanwhile, United Nations Secretary-General Antonio Guterres has described the US attacks on Iran as a dangerous escalation, warning that the conflict in the Middle East could quickly get out of control. In a social media post, he said it is a direct threat to international peace and security. He called on Member States to de-escalate and to uphold their obligations under the UN Charter and other rules of international law. He emphasised,

there is no military solution and the only path forward is diplomacy. <>

**SANYUKTA/ALJAZEERA/0808HRS**

**MK** **MP-II**

**22.06.2025**

**NEW. ISRAEL- IRAN**

US President Donald Trump has said United States has attacked on three nuclear sites, including at Fordow in Iran. In a social media post, he said that the US has successfully conducted the strikes on Iranian nuclear facilities at Fordow, Natanz and Isfahan, and that all planes are now out of Iranian airspace.Trump added a "a full payload of BOMBS was dropped on the primary site, Fordow. Senior Department of Defense officials also confirmed that the GBU-57A Massive Ordnance Penetrator, a "bunker buster" bomb, was used in the attack, with two being deployed for each of the nuclear targets. President Trump said, Iran must now agree to end this war. He further stated that, now is the time for peace.

**Addressing the nation this morning, Mr Trump described the strikes as a spectacular success. He said the objective of the attacks was to stop Iran's nuclear enrichment capacity and put a stop to the nuclear threat posed by the world's number one state sponsor of terror.**

Iranian state media confirmed that the Islamic Republic's Isfahan, Natanz and Fordo nuclear sites were attacked by what termed as "enemy strikes." The IRIB state broadcaster claims the sites along with their enriched uranium stockpiles were evacuated beforehand.

Israeli public broadcaster Kan has said that Israel was "in full coordination with the US" during its attacks on Iran.

Israeli forces yesterday launched fresh strikes against Iran's critical port city of Bandar Abbas in southwestern part of the country. Israeli military described the targeted place as unmanned aerial vehicle depots and weapons facilities. Port city of Bandar Abbas serves as Iran's most important commercial gateway, housing the country's main port, naval headquarters, and vital oil infrastructure near the Strait of Hormuz, through which 20 percent of global oil trade passes. Israel also launched airstrikes

against against the Isfahan nuclear site, as Iran sent missiles and drones toward Israel. A report from our correspondent:

**(V/C- VINOD KUMAR)**

***The conflict between Iran and Israel is intensifying, drawing growing concern from regional powers and international observers. In the latest escalation, Iran launched around 40 drones toward Israeli territory. In response, Israeli forces struck what they described as "dozens of military targets" in southwestern Iran. Among the sites hit was an emergency center in Khuzestan province, which, according to Iranian media, included a university reported to have been completely destroyed in the bombardment. The conflict has prompted warnings from Iran-backed groups across West Asia, with Houthi forces cautioning the United States against military action targeting Tehran. The rebels specifically threatened to target American ships and warships in the Red Sea if Washington joins Israel's military campaign against Iran. An Iranian military spokesperson escalated tensions further by declaring that arms exports to Israel would be considered legitimate targets by Tehran. Diplomatic efforts to resolve the crisis have proven unsuccessful, with Iranian officials stating they would not engage in discussions with the United States while Israel's bombing campaign continues. Vinod Kumar,Akashvani News,from Dubai.***

**BBC/CNN//IANS/CB/VINOD KUMAR/DUBAI/MAIL/00748HRS**

**MK MP-II 22.06.2025**

**REV. NEPAL-SRI LANKA-OP SINDHU (**INCLUDES MORN.SRI LANKA-OP SINDHU**)**

**As many as one thousand one hundred 17 Indian nationals have been evacuated from Iran under Operation Sindhu. The Ministry of External Affairs said, last night, 290 Indian nationals have returned home safely from Iran on a special flight from Mashhad that landed in New Delhi. Yesterday evening another evacuation flight from Mashhad landed in New Delhi with 310 Indian nationals from Iran.**

Meanwhile, Nepal and Sri Lanka have expressed gratitude to India for assisting in the evacuation of their citizens under Operation Sindhu

from conflict-hit Iran. Nepal's Foreign Minister Arzu Rana Deuba thanked External Affairs Minister Dr. S Jaishankar for assisting in evacuating Nepali students. In a social media post, she expressed gratitude for India's swift assistance in helping to evacuate Nepali nationals from Iran. Ms Deuba said that India's support in the evacuation of Nepali citizens is a reflection of the strength of Nepal-India ties.

Earlier, Sri Lanka extended its sincere gratitude to the Government of India for the timely assistance in evacuating Sri Lankan nationals from Iran alongside Indian citizens. In a social media post, the Foreign Ministry of Sri Lanka stated that the act of solidarity exemplifies the strong and enduring partnership between Sri Lanka and India and is deeply appreciated by the people of the island nation.

The Indian Embassy in Iran said that it had made efforts to evacuate citizens of Nepal and Sri Lanka and noted that the efforts were made at the request of the Governments of Nepal and Sri Lanka.<><>

**<><>ANUPAM/CB/ANI/DIPENDRA/0634HRS**

**MK :: JAIRAJ MP-I 22.06.2025**

**SHAH - CHHATTISGARH VISIT**

Union Home Minister Amit Shah will be on a two-day visit to Chhattisgarh from today. During his visit, he will participate in various programs in the capital Raipur and Narayanpur district of the state. More from our correspondent:

**(V/C - VIKALP SHUKLA)**

***Union Home Minister Amit Shah will lay the foundation stone of the campus of National Forensic Sciences University and Central Forensic Science Laboratory in Raipur today. This Forensic Science University will be built in an area of about forty acres at a cost of about four hundred crore rupees. Mr. Shah will hold a meeting with the Director General of Police and Additional Director General of Police of Chhattisgarh and neighboring states in Nava Raipur today on security related issues. In another meeting, the Union Home Minister will also review security on Left Wing Extremism. On the second day of his Chhattisgarh visit tomorrow, the Union Home Minister will visit the Abujhmad area of Narayanpur district of Bastar division and interact with the villagers there. Apart from this, the Union Home Minister will also***

***visit the Border Security Force camp located in Irkbhatti area of the Narayanpur district and interact with the jawans.Vikalp Shukla, Akashwani News, Raipur.***

**VIKALP SHUKLA/RAIPUR/MAIL/0608 HRS..**

**MK :: JAIRAJ MP-I 22.06.2025**

**DELHI - OLYMPIC DAY RUN**

Delhi Chief Minister Rekha Gupta and Union Minister for Youth Affairs and Sports Dr Mansukh Mandaviya flagged off the Olympic Day Run from JLN Stadium in the national capital this morning in the presence of President of Indian Olympic Association P T Usha. Later speaking to media, Mrs Gupta said, the Olympic Day celebration and run in Delhi brought immense joy, as thousands of Delhi residents participated enthusiastically. She said, under the leadership of Prime Minister Narendra Modi, the nation is continuously progressing towards better sports infrastructure and facilities for athletes. The Chief Minister said, Delhi and the entire country are fully prepared to host the 2036 Olympic Games. She hoped that the global community will grant this honor, and India will to organize the Sports extravaganza with full dedication.

**https://x.com/ians_india/status/1936605365619343776?t=gDL6GKSrJFutF11i2TlVlQ&s=19**

The Olympic Day Run was held under the IOC's 'Let's Move' campaign, promoting fitness and inclusivity. The event saw enthusiastic participation citywide. Later, Union Minister for Youth Affairs and Sports Dr Mansukh Mandaviya led the Fit India Sunday on Cycle campaign, promoting fitness and environmental awareness.

**ANUPAM MISHRA/0755**

**MK :: JAIRAJ MP-I 22.06.2025**

**TELANGANA - ALL WOMEN STATION**

In Telangana, the state-wide 'Revenue Sadassulu' or Revenue Conferences held at village level during the past over 15 days to resolve long-pending land disputes has received more than Eight and half lakhs applications. The state government has taken the initiative as part of the implementation of the Bhu Bharati Act, to resolve agricultural land issues at the village and mandal levels.

In three phases, about 10 thousand Revenue Conferences have been held in three phases across the state. Revenue officials were stationed in every village to receive complaints and grievances directly from people. The programme was designed to correct lapses in the state's revenue records especially in the Dharani portal brought during BRS regime and bring transparency to land administration.

Revenue Minister P Srinivas Reddy has directed the revenue officials to upload all the applications online for quicker processing and resolution. In a review meeting held yesterday in Hyderabad, the minister stated that the revenue system is now undergoing a comprehensive reform. He called the Bhu Bharati Act a cornerstone of this transformation. The Bhu Bharati Act, which replaced the earlier Dharani System, was launched in April this year and is being implemented in phases. The minister emphasised the government's commitment to addressing farmers' issues through transparent and accountable governance.

**M S LAKSHMI/HYDERABAD/MAIL/0819 HRS.**

**MK MP-I 22.06.2025**

**IMD - WEATHER**

India Meteorological Department (IMD) has forecast for heavy to very heavy rainfall in Madhya Pradesh, Konkan & Goa, Madhya Maharashtra, Gujarat, Eastern Rajasthan, South Haryana, Punjab, Uttar Pradesh, Himachal Pradesh, Uttarakhand, Sub-Himalayan West Bengal and Sikkim today. Very Heavy rainfall expected in Jharkhand, Gangetic West Bengal, Delhi, Kerala and Coastal Karnataka today.

Fishermen are advised not to venture over along and off Gujarat coast, entire Konkan coast, along and off the Somalia coast and adjoining sea areas, Oman and adjoining Yemen coast and adjoining sea areas, central and adjoining north, south Arabian Sea and many parts of northeast Arabian Sea.

Fishermen are also advised not to venture along and off north Andhra Pradesh coast, over many parts of central, southwest and northern parts of southeast Bay of Bengal and over the Andaman Sea. Hot and Humid conditions very likely in Tamil Nadu, Coastal Andhra Pradesh and Rayalaseema. **ANUPAM/0631HRS**